క్లుప్తంగా

విజయం వైఎస్సార్‌సీపీదే..

వీరఘట్టం: టీడీపీ కూటమి ప్రలోభాలకు తల వంచకుండా రాష్ట్ర ప్రజలు వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టారని పాలకొండ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వాసరాయి కళావతి అన్నారు. స్వగ్రామమైన వండవలో సోమవారం ఆమె ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడారు. విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనంగా ఉన్న వైఎస్ జగన్‌మోహనరెడ్డి నాయకత్వాన్ని రాష్ట్ర ప్రజలు మరలా కోరుకుంటున్నారని అన్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమమే మమల్ని గెలిపిస్తుందన్నారు. జనసేన నాయకులు ఓటర్లకు డబ్బులు ఎరచూపి, మద్యంను ఏరులై పారించినా చివరకు ప్రజల ఓటు వైఎస్సార్‌సీపీకే ఓటేశారన్నారు. రాష్ట్రంలో ఫ్యాన్ గాలి జోరుగా ఉందని, జగన్‌మోహనరెడ్డి మళ్లీ సీఎం అవ్వడం ఖాయమని ప్రస్తుతం జరిగిన ఎన్నికల సరళి చెపుతోందన్నారు.

వైద్యశిబిరాల ఏర్పాటు



చెముడుగూడలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో జగదీష్‌కుమార్

గుమ్మలక్ష్మీపురం: సార్వత్రిక ఎన్నికలు పురస్కరించుకుని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల ఆరోగ్యమే లక్ష్యంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. మండలంలోని చెముడుగూడ, కొత్తగూడ, ఎల్విన్‌పేట గ్రామాల్లోని వైద్య శిబిరాలను ఎంపీడీవో జి.జగదీష్‌కుమార్ సోమవారం పరిశీలించారు. ఓటు వేసేందుకు వచ్చి, క్యూలైన్‌లో నిల్చొనే వారిలో ఎవరైనా అస్వస్థతకు గురైతే తక్షణమే స్పందించి, వైద్య సేవలు అందించాలని ఆయన తెలిపారు.

ఓట్ల పండగకు తరలివచ్చిన వలస పక్షులు



సింగిడి కూడలిలో ప్రైవేట్ బస్సు దిగుతున్న వలస ఓటర్లు

భామిని: ఐదేళ్లకు ఓసారి వచ్చే ఓట్ల పండగలో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల్లో ఉంటున్న వలస పక్షులు తరలివచ్చాయి. హైదరాబాద్, బెంగళూరు, కోయంబత్తూరు, చెన్నై, తదితర ప్రాంతాల్లో ఉంటున్న వలస ఓటర్లు రైళ్లు, బస్సులు, ప్రైవేటు వాహనాలలో సొంతూళ్లకు చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లి రాజ్యాంగం తమకు కల్పించిన ఓటు హక్కును వినియోగించుకున్నారు. తమ భవిష్యత్‌ను తామే నిర్ణయించుకున్నారు. ఓటర్లలో చైతన్యం పెరిగిందనేందుకు ఇదే నిదర్శనమని పలువురు ప్రజాస్వామ్యవాదులు అంటున్నారు.

ఎన్నికల పీవో అత్యుత్సాహం



అంబఖండిలో పీవో జానకీరావును నిలదీస్తున్న ఓటర్లు

రేగిడి: మండలంలోని అంబఖండి పోలింగ్ కేంద్రం వద్ద 95వ నంబర్ పోలింగ్ బూత్ వద్ద ఎన్నికల పీవో జానకీరావు అత్యుత్సాహం ప్రదర్శించి, విమర్శల పాలయ్యారు. ఓటింగ్ వేసేందుకు వచ్చిన ఓటర్లకు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన ఒత్తిడి చేయడం చూసిన కొంతమంది ఓటర్లు ఆగ్రహించి, నిరసన తెలిపారు. పీవోను ఎన్నికల విధుల నుంచి తప్పించేంత వరకు తాము ఓటు వేయమని ఎన్నికల అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడ స్వల్ప వివాదం చోటుచేసుకుంది. పీవో దురుసుగా ప్రవర్తించి, ఓటర్లపై విరుచుకుపడగా, పీవోపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఓటర్లు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి, వివాదాన్ని సద్దుమణిగించారు. ఓటర్ల వద్ద నుంచి ఫిర్యాదు తీసుకున్న తహసీల్దార్ ఘటనపై ఆరాతీశారు. పీవోను అక్కడి విధుల నుంచి తప్పించి, కొత్త పీవోను ఏర్పాటు చేశారు.

ఓటు వినియోగించుకున్న 104 ఏళ్ల వృద్ధురాలు



ఓటుహక్కు వినియోగించుకున్న గున్నరాజమ్మ

రాజాం సిటీ: పట్టణ పరిధిలోని బుక్కా వీధికి చెందిన 104 ఏళ్ల మండా గున్నరాజమ్మ అనే వృద్ధురాలు తన ఓటుహక్కును వినియోగించుకుంది. సార్వత్రిక ఎన్నికలు పురస్కరించుకుని, స్థానిక సారధి బాలికల పాఠశాలలోని పోలింగ్ బూత్‌కు కుటుంబీకుల సహాయంతో సోమవారం వెళ్లిన ఆమె నేను సైతం అంటూ ఓటు వేసి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కనబరిచారు. ఓటు ఉన్నా ఓటు వేసేందుకు ముందుకురాని ఎంతో మందికి ఆమె ఆదర్శంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



గరుగుబిల్లి: శివ్వాంలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు



గుమ్మలక్ష్మీపురం: తాడికొండలో ఈవీఎం మొరాయించడంతో ఓటు వేసేందుకు వేచి ఉన్న ఓటర్లు



కొమరాడ: గుణానపురంలో క్యూలో మహిళా ఓటర్లు



జియ్యమ్మవలస: పెదమేరంగిలో పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో ఉన్న ఓటర్లు



సీతంపేట: స్థానిక ఆశ్రమోన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు వెళ్తున్న వృద్ధుడు



సీతంపేట: సోమగండి పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు క్యూ కట్టిన ఓటర్లు



సీతంపేట: హడ్డుబంగిలో ఓటు వేయడానికి క్యూలో నిల్చున్న ఓటర్లు



భామిని: భామిని పోలింగ్ బూత్ వద్ద బారులు తీరిన మహిళా ఓటర్లు



కొమరాడ: స్ట్రెచర్‌పై దివ్యాంగురాలిని తీసుకువస్తున్న దృశ్యం

ఓటెత్తిన చైతన్యం

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు ఉత్సాహంగా తరలివెళ్లారు. ఎంతో ఓపికగా క్యూలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువతతో పాటు ఆరుపదులు వయస్సు దాటిన వృద్ధులు, దివ్యాంగులు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల ఈవీఎంలు సక్రమంగా పనిచేయకపోవడంతో పోలింగ్ కాస్త ఆలస్యంగా ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటల వరకు క్యూలో ఉన్నవారందరికీ ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. – సాక్షి నెట్‌వర్క్ పాలకొండ, కురుపాం



వీరఘట్టం: తెట్టంగిలో సాయంత్రం 5 గంటల తర్వాత కూడా బారులు తీరిన ఓటర్లు



భామిని: పెద్దదిమిలి పోలింగ్ బూత్ వద్ద ఓటు వేసేందుకు ఎదురు చూస్తున్న వృద్ధులు



వీరఘట్టం: స్థానిక బాలికోన్నత పాఠశాల వద్ద బారులు తీరిన ఓటర్లు



వీరఘట్టం: ఆర్‌సీఎం స్కూల్ పోలింగ్ కేంద్రం వద్ద క్యూ కట్టిన ఓటర్లు



వీరఘట్టం: విక్రమపురంలో ఓటు వేసేందుకు ఉత్సాహంగా క్యూలో ఉన్న ఓటర్లు

పాలకొండలో ప్రశాంతం

పాలకొండ రూరల్: నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ సోమవారం సజావుగా జరిగింది. ఉదయం 5 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభించారు. అనంతరం 7 గంటల సమయంలో ఓటింగ్ ప్రారంభమైయ్యింది. ఉదయం మందకోడిగా ప్రారంభమైన ఓటింగ్ 9 గంటల సమయానికి ఊపందుకుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ఓటర్లు, మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సుకత చూపించారు. మండుటెండను లెక్కచేయకుండా ప్రజలు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. స్థానిక పెద్దకాపువీధి ఉన్నత పాఠశాల కేంద్రంలో, ఆర్‌సీఎం పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు కొంత సమయం మొరాయించాయి. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బూత్ నంబర్ 184లో ఈవీఎం గంట సమయం ఇబ్బంది పెట్టడంతో ఓటర్లు వేచి చూడాల్సివచ్చింది. సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించి పోలింగ్ కొనసాగించారు. సాయంత్రం 4 గంటల సమయంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో కేంద్రాల వద్ద క్యూలో వేచి ఉన్న ఓటర్లకు ఇబ్బంది కలిగింది. దీంతో అధికారులు అవసరమైన చర్యలు చేపట్టారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవటంతో జనరేటర్లను ఏర్పాటుచేశారు. తొలిసారి ఓటింగ్ వినియోగించుకున్న యువత తమ ఆనందాన్ని సహచరులతో పంచుకున్నారు. వృద్ధులు, ప్రత్యేక అవసరాల గల ఓటర్లు కోసం అవసరమైన ఏర్పాట్లను అధికారులు చేపట్టడంతో ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరింగింది. చీఫ్ ఎన్నికల పర్యవేక్షణాధికారి అరవింద్ బెహరా, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శుభం బన్సాల్, విశాఖ రేంజ్ డీఐజీ విశాల్ గున్నీ, డీఎస్పీ జీవీ కృష్ణారావు, తదితరులు బాలుర ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. రాత్రి 8 గంటల సమయంలో బ్యాలెట్ బాక్సులను భారీ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు.



పాలకొండ రూరల్: ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి సూచనలు చేస్తున్న విశాఖ రేంజ్ డీఐజీ విశాల్ గున్ని



ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న పాలవలస రాజశేఖరం కుటుంబ సభ్యులు



స్థానిక ఆర్‌సీఎం పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల అబ్జర్వర్ అరవింద్ బెహరా, నియోజకవర్గ ఆర్వో శుభం బన్సాల్



వృద్ధురాలిని వీల్ చైర్‌పై పోలింగ్ కేంద్రానికి తీసుకువస్తున్న సహాయకులు



మొదటిసారి ఓటు వేసిన ఆనందంలో యువతులు

హోం ఓటింగ్‌పై అవగాహన లేక..



వీరఘట్టం: నడుకూరులో తన మనవడి సాయంతో ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలు

వీరఘట్టం: తమ ఓటుతో సంక్షేమ పాలన అందించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించేందుకు పెద్ద ఎత్తున ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా పోలింగ్ బూత్‌ల వద్ద క్యూలో నిల్చొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయితే ఎండ తీవ్రతకు పలువురు వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులు పడ్డారు. ఓటు వేసేందుకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేశామని అధికారులు చెపుతున్నా.. పలు కేంద్రాల వద్ద పూర్తిస్థాయిలో వసతులు కల్పించకపోవడం, వీల్ చైర్లు అందుబాటులో ఉంచకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వచ్చిందని ఓటర్లు అంటున్నారు. 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు, బెడ్-రిడెన్ రోగులకు హోం ఓటింగ్‌కు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించినా.. స్థానిక అధికారులు ఈ అంశంపై పెద్దగా దృష్టి పెట్టకపోవడంతో వారంతా కుటుంబ సభ్యులు, బంధువుల సాయంతో ఓటు వేయాల్సి వచ్చింది.

ఓటింగ్ సరళిపై ఎమ్మెల్యే సంతృప్తి



వైస్ ఎంపీపీ ధర్మారావుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కళావతి

భామిని: మండలంలో జరిగిన పోలింగ్ సరళిపై పాలకొండ ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఆమె పర్యటించారు. పోలింగ్ సరళిపై పార్టీ కార్యకర్తల వద్ద ఆరాతీశారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలిరావడం చూసి ఆనందించారు. వైస్ ఎంపీపీ బోనగడ్డి ధర్మారావు, పార్టీ మండల అధ్యక్షుడు తోట సింహాచలం, బత్తిలి ఎంపీటీసీ టింగ అన్నాజీరావు, తదితరులు ఓటింగ్ సరళిని ఎప్పటికప్పుడు ఆమెకు వివరించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులంతా వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలుస్తారని, భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని దీమా వ్యక్తం చేశారు.

ఒకే చోట 3 పోలింగ్ బూత్‌లు



కూరాకులవీధి పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో ఉన్న ఓటర్లు

వీరఘట్టం: స్థానిక కూరాకులవీధి పాఠశాలలోని మూడు గదుల్లో మూడు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయడం ఇబ్బందికరంగా మారింది. ఓటర్లు వెళ్లివచ్చేందుకు ఒకే మార్గం కావడంతో అవస్థలు పడ్డారు. గతంలో ఈ మూడింటిలో ఒక కేంద్రాన్ని వేరే చోటకు మార్చుతున్నట్లు అధికారులు చెప్పినా.. ఆఖరి నిమిషంలో అన్ని బూత్‌లను ఒకే చోట ఏర్పాటు చేయడంతో ఓటర్లకు ఇబ్బందులు తప్పలేదు. గంటల తరబడి మండుటెండలో నిరీక్షించాల్సి వచ్చింది.

పోలింగ్ కేంద్రం పరిశీలన

తెర్లాం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల జిల్లా పరిశీలకుడు ఇక్బాల్ సోమవారం పరిశీలించారు. కేంద్రంలోని నాలుగు బూత్‌లను సందర్శించిన ఆయన పోలింగ్ జరుగుతున్న తీరు, ఏర్పాట్లను తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో మధుసూదనరావులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఓట్లు వేసేందుకు వస్తున్న ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

రాజాం సిటీ: పట్టణంతో పాటు మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ పరిశీలించారు. అక్కడి జరుగుతున్న పోలింగ్ సరళిని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలింగ్ ఏజెంట్ల వద్ద సెల్‌ఫోన్లు ఉన్నాయని పలువురు ఆమె దృష్టికి తీసుకురాగా, వారి నుంచి ఫోన్లను రికవరీ చేశారు. పోలింగ్ ముగిసేంత వరకు ఎవరూ ఫోన్లు వినియోగించకూడదని ఆమె సూచించారు.



పోలింగ్ తీరుపై ఆరాతీస్తున్న ఎన్నికల జిల్లా పరిశీలకుడు ఇక్బాల్



రాజాం సిటీ: పోలింగ్ ఏజెంట్లకు సూచనలిస్తున్న అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్

పోలింగ్ బూత్ పరిశీలన

విజయనగరం టౌన్: పట్టణంలోని ఆబాద్‌వీధిలో ఉన్న ఆనందయాని మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సోమవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటింగ్ సరళిపై ఆరా తీశారు. పోలింగ్ సక్రమంగా జరుగుతుండడంతో ఆనందం వ్యక్తం చేశారు.

ఓటుహక్కు వినియోగించుకున్న హిజ్రాలు

విజయనగరం టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా హిజ్రాలు తమ ఓటుహక్కును సోమవారం సద్వినియోగం చేసుకున్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ హిజ్రాస్ అసోసియేషన్ ప్రతినిధి కొండబాబు ఆధ్వర్యంలో హిజ్రాలు కంటోన్మెంట్ పురపాలక ఉన్నత పాఠశాలలో 88వ బూత్ నంబర్‌లో ఓటు వేశారు.

గతం కంటే ఎక్కువ మెజార్టీ

డెంకాడ: గతం కంటే ఎక్కువ మెజార్టీతో గెలుస్తానని వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని మోపాడ పాఠశాలలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, సతీమణి పద్మావతితో కలిసి సోమవారం ఓటు వేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పోలింగ్‌లో మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటుహక్కు వినియోగించుకుంటున్నారని తెలిపారు.